# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ అసలైన మూలధనం

**– డా. జి. దశరధాచారి, మిన్నల్ రవి**



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 27, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవడం, అలాగే అరాచక జగన్ రెడ్డి తుగ్లక్ పాలనకు చెక్ పెట్టడంలో బలహీన వర్గాల సమిష్టి పోరాటాలు అత్యంత కీలక పాత్ర పోషించాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరధాచారి మరియు వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పేర్కొన్నారు. గత వైసీపీ అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఉద్యమంలో ముందుండి పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ బీసీ నాయకుడు రెడ్డివారి గురవారెడ్డిని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించిన శుభ సందర్భంగా, డా. జి. దశరధాచారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరియు బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. దశరధాచారి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ అరాచక చర్యలను ఎదుర్కొంటూ జగన్ రెడ్డిని గద్దె దించడంలో కీలక పాత్ర పోషించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు నామినేటెడ్ పదవుల్లోనే కాకుండా తెలుగుదేశం పార్టీ వివిధ కమిటీల్లో కూడా మరింత ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. వారి త్యాగాలకు తగిన గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీలపై ఉందన్నారు.

సన్మాన గ్రహీత రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల త్యాగాలే తెలుగుదేశం పార్టీకి అసలైన మూలధనమని అన్నారు. జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఎదుర్కొనే క్రమంలో మానప్రాణాలను సైతం పణంగా పెట్టిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీనే పుట్టినిల్లు అని కొనియాడారు. అటువంటి గొప్ప పార్టీ కుటుంబ సభ్యుడిగా ఉండటం గర్వకారణమని, పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నందమూరి బాలక ృష? తనపై ఉంచిన నమ్మకంతో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము కానీయకుండా గ్రంథాలయ సంస్థ ఔన్నత్యాన్ని పెంచేందుకు క ృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ, కార్యకర్తల త్యాగాలను విస్మరించకుండా వారి కష్టనష్టాలకు అండగా నిలవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీలు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ముక్తకంఠంతో సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా. జి. దశరధాచారి, మిన్నల్ రవి, డా. యం. ఉమేష్ రావు, బీమాల భాస్కర్ ముదిరాజ్, డి.వి. నారాయణ, బీజేపీ నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, యస్వీ రమణ, వజ్రం కిషోర్, మునిరాజా యాదవ్, కోట చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాదులు సురేంద్ర ముదిరాజ్, అంకయ్య, బీసీ, ఎస్సీ విభాగ నాయకులు జనార్ధన్ రెడ్డి, మణి, కుమార్, కూలి సన్నీ, రామక ృష?, సంజాకుల మురళీక ృష?, సుజిత్, సాయి నాయుడు, రమేష్, కృష?మూర్తి, నాగరాజు, శేఖర్, శంకరయ్య, పూల శేఖర్, సులేమాన్, భాస్కర్, ఆనంద్, గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహంకాళి బోనాల పండుగ...

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో మహంకాళి అమ్మవారి బోనాల పండుగ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు పాడి పంటలు చల్లగా ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి కార్యవర్గ సభ్యులు రెడ్డి సంఘ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మున్నూరు కాపు సంగం ఆధ్వరంలో గ్రామ పంచాయితీ సర్పంచీ మరియు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం...



**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**

కందికట్కూర్ గ్రామంలో నూతన పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన మున్నూరు కాపు సంఘం, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపల్లి విజయమ్మ, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్ గౌడ్, వార్డు సభ్యులు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, ఉప అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# వీర బాల దివస్ కార్యక్రమంలో విద్యార్థులకు దేశభక్తి పిలుపు డాక్టర్ చంద్రప్ప



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 27, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**

విద్యార్థి దశ నుంచే యువత దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. వీర బాల దివస్ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యా జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన వీర బాల దివస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించగా, బిజెపి నాయకురాలు కండ్రిగ ఉమా, విద్యా జ్యోతి పబ్లిక్ స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2022 జనవరి 9న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, డిసెంబర్ 26ను దేశవ్యాప్తంగా 'వీర బాల దివస్'గా ప్రకటించిందని తెలిపారు. భారత స్వాతంత్ర్యం, సంస్కృతి పరిరక్షణ కోసం అనేక మంది వీరులు తమ ప్రాణాలను త ృణప్రాయంగా అర్పించారని, ఆ త్యాగవీరుల జాబితాలో పెద్దలే కాకుండా చిన్నారులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. పదవ సిక్కు గురువైన శ్రీ గురు గోబింద్ సింగ్ జీ చిన్న కుమారులు బాబా జోరవర్ సింగ్, బాబా పతే సింగ్ లు చూపిన ధైర్యసాహసాలు, త్యాగనిరతులు దేశానికి చిరస్మరణీయమని అన్నారు. అటువంటి వీరపుత్రులను కన్న మాత ృమూర్తులకు దేశం తరఫున నమస్కరిస్తూ, వారి త్యాగాలను స్మరించుకునేందుకు డిసెంబర్ 26న వీర బాల దివస్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, త్యాగభావం, జాతీయ స్ఫూర్తి మరింత పెంపొందాలని డాక్టర్ చంద్రప్ప ఆకాంక్షించారు.

# మేము సైతం ఫౌండేషన్ దమ్మపేట

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**





17వ రోజు అన్నదాన కార్యక్రమం డాక్టర్ నరుకుళ్ళ సత్యనారాయణ జ్ఞాపకార్ధం సందర్భంగా 27/12/25...దాతలు డాక్టర్ నరుకుళ్ళ సత్యనారాయణ జ్ఞాపకార్ధం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో దమ్మపేటలో యాచుకులకు,పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగినది,వారికి మేము సైతం ఫౌండేషన్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం పుట్టినరోజులకు,శుభకార్యాలకు,వర్ధంతులకు అన్నదానం చేయాలనుకునే దాతలు ఎవరైనా ఉంటే 9542823871 తంబల్ల రవి

# హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా జూమ్లే పీర్ దర్గా ఉరుసు ఉత్సవం



**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**

పట్టణంలో స్వరముఖి నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ జూమ్లే పీర్ దర్గా వద్ద నిర్వహించిన ఉరుసు గందోత్సవం భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచన మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా దర్గా వద్ద చద్దర్, బూంది సమర్పించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుల, మతాలకు అతీతంగా ముస్లిం, హిందూ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై గందోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆయన తరపున ఈ గందోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించడం జరిగిందని నాయకులు తెలిపారు. శ్రీకాళహస్తి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఐక్యతతో జీవించాలని ఎమ్మెల్యే కోరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఎస్.ఎం. షఫీ, దేవస్థానం పాలక మండలి సభ్యులు గాదిపాకుల గోపి, వార్డు ఇంచార్జ్ పోలూరు శ్రీనివాస్ రెడ్డి, ఐటీడీపీ ఖాదర్, నియోజకవర్గం మైనారిటీ ఉపాధ్యక్షులు షఫీ, మీర్జా, ప్రధాన కార్యదర్శి సి.ఎస్. మస్తాన్, అధికార ప్రతినిధి జహీర్, కార్యదర్శి నయీమ్, రఫీ బాయ్, సాజిద్, జాకీర్, షాబుద్దీన్, హర్షద్, నాయకులు దొరబాబు, బుజ్జి, ఆర్ముగం, రూకేష్ తదితరులు పాల్గొన్నారు

# జినుకల సుదర్శన్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ, ముదిరాజ్ సంఘాల నాయకులు



**– పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రామారం గ్రామంలో బీసీ సంఘం మండల నాయకులు జినుకల విజయ్ ముదిరాజ్ తండ్రి ముదిరాజ్ సంఘం నాయకులు జినుకల సుదర్శన్ ముదిరాజ్ దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని సుదర్శన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కోల బాబు ముదిరాజ్ , జినుకల కొమ్మాలు ముదిరాజ్, బీసీ సంఘం జిల్లా నాయకులు పులి విక్రమ్ ముదిరాజ్, భూసాని రమేష్ ముదిరాజ్, పెద్దమ్మల శ్రీనివాస్ ముదిరాజ్, జినుకల విక్రమ్ ముదిరాజ్, బీసీ సంఘం నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, జినుకల సంపత్ ముదిరాజ్, చెన్నారావుపేట గ్రామ నాయకులు హంస నరేష్ ముదిరాజ్, బీసీ యూత్ నాయకులు పులి హర్షవర్ధన్ రాణా, అల్లి సాత్విక్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో 6 మందిపై కేసులు - జాగ్రత్త సుమా!

**– డిసెంబర్ 31 రాత్రి తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు.**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, డిసెంబర్ 27 రిపోర్టర్ – మునిరత్నం**



తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు యొక్క ఆదేశాలతో శ్రీకాళహస్తి 1 టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పట్టణంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురు వాహనదారులను గుర్తించి కేసులు నమోదు చేశారు. వారిని శ్రీకాళహస్తి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, విచారణ అనంతరం ప్రతి ఒక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.60,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని, ఇది చట్టరీత్యా తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల భద్రత కోసమే ఈ చర్యలని, భవిష్యత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు

# ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

- రెండు కార్డుల విధానం దేనికి
- జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు అవసరమా
- జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా
- మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని
- పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా
- 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి
- ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు జారీ చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**

కొత్తగూడెం : జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష.ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే–టీజేఎఫ్ హెచ్143) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అక్రిడేషన్ల కార్డుల జారీలో కోత ఎందుకని ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించి పాలిస్తారా అంటూ అసహన వ్యక్తం చేశారు. రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనలో పాత్రికేయులను పగబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు అంటూ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లన్ని చెప్పాలని ప్రశ్నించారు. పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపును రద్దు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించేవరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. అల్లం నారాయణ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం..గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో అక్రిడేషన్ కార్డులు జారీ కావడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, , టెంజు కార్యదర్శి శ్రీహరి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ రిషి యోహాన్ కృష్ణారావు జిల్లా కమిటీ కార్యవర్గసభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.






## కోరపల్లి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**

కోరపల్లి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు రాజేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.



## బాధిత కుటుంబాలకు భరోసా:

- ధర్మారం గ్రామంలో బీజేపీ నేతల పరామర్శ

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**



గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను బీజేపీ నేతలు పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కోప్పల రాంబాబు ఆదేశాల మేరకు స్థానిక డివిజన్ నాయకులు బాధిత కుటుంబాలను కలిసి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేసి, ఈ కష్టకాలంలో భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల నియంత్రణలో కమిషనర్ అలసత్వం

- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**



కొత్తగూడెం: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఫ్లెక్సీల నియంత్రణలో మున్సిపల్ కమిషనర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.శనివారం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో విచ్చల విడిగా ఫ్లెక్సీలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,అదేవిధంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం ముందు అమరవీరుల స్థూపం కనిపించకుండా మరియు పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం ముందు మరియు విగ్రహం చుట్టు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు,తోరణాలు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఆ మహనీయుడి విగ్రహం కనిపించకుండా తోరణాలు ఏర్పాటు చేయకూడదనే సోయి కూడా లేకుండా ఫ్లెక్సీలు,తోరణాలు కడుతున్న రాజకీయ పార్టీల వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏవిధమైన ఫ్లెక్సీలు,తోరణాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన యెడల చట్టరీత్య చర్యలు తీసుకోవాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఆదర్శ గ్రామంగా పూసుకుంట ని తీర్చిదిద్దుతాం- మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే జారె

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**



దమ్మపేట మండలంలోని గిరిజన కొండరెడ్ల మారుమూల గ్రామమైన పూసుకుంట గ్రామాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ కలిసి సందర్శించారు ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం అందించిన ఆయిల్ ఫామ్ తోటలకు తగిన నీటి వసతి కల్పించేందుకు ఐటీడీఏ సహకారంతో సోలార్ విద్యుత్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటార్ ను యాట్ల లోకనాథ్ రెడ్డి వ్యవసాయ పొలంలో ప్రారంభించారు అనంతరం గ్రామంలోని వితంతు మహిళ యాట్ల శ్రీదేవి పిండి మిల్లును ప్రారంభించడంతో పాటు ఐటీడీఏ పరిధిలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించి యాట్ల రాజు రెడ్డి ఇంటి నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు సోలార్ విద్యుత్ లైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి గ్రామస్తులకు అంకితం చేశారు ఇటీవల ఈ గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ అభ్యర్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ గ్రామస్తుల ద్వారా వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు పూసుకుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో తగు సూచనలు చేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి అంబులెన్స్ పత్రాలు అందించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**






కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో హుజురాబాద్ జనరల్ హాస్పిటల్ కి అందజేసిన అంబులెన్స్ కు సంబంధించిన పత్రాలను శనివారం రోజున కరీంనగర్ పార్లమెంటు బిజెపి వెహికల్ ఇంచార్జి సాంబయి పల్లి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఆస్పత్రి వైద్య అధికారి నల్ల నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ అంబులెన్స్ ద్వారా హుజురాబాద్ నియోజకవర్గంలోని రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించడం సులభమవుతుందని ఆస్పత్రి అధికారులు తెలిపారు. హుజురాబాద్ ఆస్పత్రి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని, కరోనా సమయం నుంచి నేటి వరకు ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలను కేంద్ర మంత్రి సమకూర్చారాని ఆస్పత్రి వైద్యులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## చెన్నారావుపేట సహకార సంఘం పెట్రోల్ పంపు క్రెడిట్ దారుల నుండి బంకును కాపాడాలి.

- సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి..

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ సహకార సంఘంలో దాదాపు 50 లక్షల రూపాయల బాకీలు పెట్టిన పాలకవర్గం ఉద్యోగస్తులు మరి పాలకవర్గం రద్దయిన సందర్భంగా ఆ బాకీలను వసూలు చేసేది ఎవరని,సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పెట్రోల్ బంక్ లో పాలకవర్గం మరియు ఉద్యోగస్తులు కలిసి వారి స్వప్రయోజనాల కోసం కొందరి నాయకులకు మరియు వాహనదారులకు క్రెడిట్ రూపంలో దాదాపు 50 లక్షల రూపాయల పెట్రోల్ డీజిల్ పోశారు.ప్రస్తుతం పాలకవర్గం రద్దయినది. మరి ఆ యొక్క క్రెడిట్ పెట్టిన అప్పును ఎవరు వసూలు చేయాలి.లేదంటే బంకు నష్టాల్లో కూరుకుపోవడం ఖాయమని ఇప్పటికైనా సంబంధిత ఉద్యోగులు వసూళ్లు చేయక పోతే బంకు ఉనికికే ప్రమాదం ఉందని చెన్నారావుపేట మండల సిపిఐ కార్యదర్శి పత్తి అనంతరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా క్రెడిట్ చేసిన వ్యక్తుల పేర్లు ప్రకటించి వెంటనే ఉద్యోగస్తులంతా వసూళ్లకు పాల్పడకపోతే రైతులచే ఉద్యమాలు చేపడతామన్నారు.

## రాష్ట్రంలోనే నెగెటివ్ గ్రూపులకు అడ్డా కామారెడ్డి జిల్లా..

-అత్యవసరంగా రక్తదానం(ఓ నెగెటివ్) చేసిన రమేష్ రెడ్డి

**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**



నేటి సమాజంలో ఎదుటి వాళ్ళకి సహాయం చేసే అవకాశం వచ్చినప్పుడు ఎంత బిజీగా ఉన్నా మన సమయాన్ని వారి కోసం కేటాయించాలి అని గట్టిగా నమ్మే నిజమైన సేవకులు కామారెడ్డి రక్తదాతలు అత్యవసరంగా కామారెడ్డి జిల్లా తాలూకా ఎల్లారెడ్డిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న రాజగౌడ్ కీ అతీ తక్కువ మందిలో ఉండే ఓ నెగెటివ్ రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో రక్తదానానికి ముందుకు వచ్చిన మన కామారెడ్డి జిల్లా కుప్రియల్ గ్రామానికి చెందిన సేవా సమితి ప్రతినిధి జిల్లెల రమేష్ రెడ్డి హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతను కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాతల సేవా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా, ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే ఈ 9666620006,9848687025 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, పేషంట్ కుటుంబసభ్యులు,బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**గాయత్రి వార్తలు,డిసెంబర్ 27,**

మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి భక్తులు పోటెత్తారు మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా శనివారం ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో క్యూ కట్టారు భక్తులు విశేషంగా తరలివచ్చారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు

*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.